GHMC
hmda
Growing Global
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 10-11-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



మాదాపూర్‌లో ఘనంగా సదర్ ఉత్సవాలు

క్రైమ్ మిర్రర్ మాదాపూర్: మాదాపూర్ డివిజన్ గుట్టల బేగంపేట్‌లో సదర్ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఓరిగంటి ఫ్యామిలీస్ (నీలేష్)ఆధ్వర్యంలో పోచమ్మ, మహంకాళి దేవాలయం, మల్లన్న దేవాలయం నుండి మాదాపూర్ ఊర గుడిని దర్శించుకొని, అయ్యప్ప సొసైటీలో స్టేజ్ దగ్గర దున్నపోతు సన్నాసులో పాల్గొని తప్పకుండా విజయం సాధిస్తామని నిర్వాహకులు తెలిపారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా సదర్ ఉత్సవాలు ఘనంగా జరుగుతాయని వారు తెలిపారు.





ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది,చేసేది కాంగ్రెస్ పార్టీయే.

అందుకు ఉదాహరణ సోనియా,ఖర్గే వ్యాఖ్యలే నిదర్శనం.

బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్.



జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్): భారతదేశ స్వతంత్ర చరిత్రలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసింది,చేసేది కూడా కాంగ్రెస్ పార్టీయేనని అందుకు నిదర్శనం 1992లో బాబ్రీ మసీదు కూల్చివేత తనకు కన్నీళ్లు తెప్పించిందని సోనియా గాంధీ చేసిన వ్యాఖ్యలు మరియు హిందువులు జరుపుకునే పవిత్రమైన దీపావళి పండుగను ముస్లింలు జరుపుకునే ఈద్గా పండుగతో పోల్చడం ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనమని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. 1990 సంవత్సరంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న సమయం జమ్మూ కాశ్మీర్లోని 35 లక్షల పండిట్ కుటుంబాలు ముస్లింల ఆగడాలు తట్టుకోలేక ఢిల్లీ పురవీధుల్లో శరణార్థులుగా మారి అన్నమో రామచంద్ర అంటూ అడుక్కుతిన్నప్పుడు సోనియాగాంధీ మనసు ఎందుకు చలించలేదని బాబ్రీ మసీదు కూల్చివేతను టీవీలో చూసి కన్నీళ్లు పెట్టుకున్న సోనియా గాంధీ కర సేవకులు పాల్గొన్న సమయంలో ఉత్తరప్రదేశ్ లోని ములాయం సింగ్ యాదవ్ ప్రభుత్వం హిందువుల పై జరిపిన దమనకాండ కర సేవకులను తుపాకులతో కాల్చి కత్తులతో నరికి గోనె సంచుల్లో కుట్టువేసి సరయు నదిలో పారేస్తే రక్తం ఏరులై పారినప్పుడు సోనియాగాంధీ మనసు ఎందుకు చలించలేదని ప్రశ్నించారు. భారతదేశం సరిహద్దు లోపల ఉన్న బంగ్లాదేశ్,పాకిస్తాన్,ఆఫ్ఘనిస్తాన్ దేశాల నుంచి అక్రమంగా చొరబడిన చోటబాటుదారులను తరిమేస్తే కాంగ్రెస్ పార్టీకి వచ్చే నష్టం ఏంటని అన్నారు. మొన్న ఇటీవల జరిగిన వినాయక నవరాత్రోత్సవాలలో కొందరు ముస్లిం మూకలు వినాయకుడిపై ఆవు మాంసం ముద్దలు విసిరేశారని దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా దేవి విగ్రహాల మీద చాపల ముక్కలు చాపల వ్యర్థాలు విసిరేసినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో గడిచిన మూడిల కాంగ్రెస్ పాలనలో 46 హిందూ దేవాలయాలపై అన్యమతస్తులు దాడి చేసినప్పుడు సోనియాగాంధీ మనసు ఎందుకు చలించలేదని అన్నారు. కల్మ చదివే వాళ్ళు ఎవరైనా మా వాళ్లే కులాలతో సంబంధం లేదని వారు రావైనా,రెడ్డైనా, సాల అయినా చాకలి అయినా మాకు ఒక్కటేనని ఎంఐఎం నాయకులు నాయకులు వ్యాఖ్యానించినప్పుడు సోనియా మనసు మానసికంగా మంచిగా లేదా అని అన్నారు. నరేంద్ర మోడీ గారు 2047 వరకు వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తుంటే కాంగ్రెస్ పార్టీ విభజన భారత్ కు ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. అంతేకాకుండా 2002లో కర సేవలో పాల్గొని సబర్మతి ఎక్స్ప్రెస్ ల ప్రయాణిసస్తున్న హిందువులపై కొందరు ముస్లిం మూకలు పెట్రోలు చల్లి దాడి చేసి వందలాది మంది కరసేవకుల చావుకు కారణం అయినప్పుడు సోనియాగాంధీ మనసు ఎందుకు చలించలేదని ప్రశ్నించారు.ఆధర్మంపై ధర్మం గెలిచిందని సూచికగా హిందువులు జరుపుకునే దీపావళి పండుగను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హిందువుల ఈద్గా అంటూ పోల్చడం దారుణం అని అన్నారు. రాజకీయ పరిపక్వత లేని రాహుల్ గాంధీ దేశంలో ఉన్నటువంటి సమస్యలపై ప్రధానమంత్రి మోడీ బహిరంగ చర్చకు రావాలని చేస్తున్న వ్యాఖ్యలు ఆయన అపరిపక్వతకు నిదర్శనమని దేశంలో ఉన్న ఏ సమస్యలైనా చర్చించడానికి పార్లమెంట్ వేదికగా ఉందని పార్లమెంటులో ప్రజా సమస్యలపై చర్చించకుండా పారిపోయే లక్షణం ఉన్న రాజకీయ పరిపక్వత లేని రాహుల్ గాంధీని భావి భారత ప్రధానిగా కాంగ్రెస్ నాయకులు ఊహించుకోవడం సిగ్గుచేటుని అన్నారు. 1971లో దొడ్డి దారిన గెలిచి ప్రధానమంత్రి అయిన ఇందిరా గాంధీ తన సమీప ప్రత్యర్థి స్వామి నారాయణ్ వేసిన కేసులో ఇందిరాగాంధీని అలహాబాద్ హైకోర్టు దోషి అని తేల్చి ఆరేళ్ల పాటు ఎలాంటి ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హురాలిగా ప్రకటించినతర్వాత ఎలాంటి క్యాబినెట్ ఆమోదం లేకుండా అత్యవసర పరిస్థితి విధించి ఇందిరాగాంధీ తప్పు చేశారని సోనియా గాంధీ ఒప్పుకోవడం ప్రజాస్వామ్యవాదులు గమనించాలని మర్రిపెల్లి సత్యమ్ కోరారు.

ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శు భాకాంక్షలు తెలిపిన జనంపల్లి పురేందర్ రెడ్డి

శాలువాతో ఘన సన్మానం.. మిఠాయిలు అందజేసి పండుగ శుభాకాంక్షలు

కూకట్ పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్): శేరిలింగంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రజా పద్దుల కమిటీ (పీఏసీ) చైర్మన్ అరికెపూడి గాంధీని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మిఠాయిలు అందజేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. దీపావళి పండుగ చీకటిని తొలగించి వెలుగులు నింపే పర్వదినమని, అదేవిధంగా ప్రతి ఒక్కరి హృదయంలో ఆనందం, ఆశ, సంతోషం అనే వెలుగులు నిండాలని అన్నారు. ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, సమాజంలో సోదరభావం, ఐక్యత, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక నాయకులు పి. రాజేంద్ర పటేల్, సంజీవరెడ్డి, చందు సాగర్, ప్రవీణ్ సాగర్, మల్లయ్య, నాని తదితరులు ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, అభిమానులు, వివేకానంద నగర్ డివిజన్ ప్రజలు, మిత్రులు, బంధువులు, పాత్రికేయ సోదరులు, కాలనీవాసులు, అసోసియేషన్ కమిటీ సభ్యులందరికీ రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జనంపల్లి పురేందర్ రెడ్డి ప్రత్యేకంగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.





ప్రజల మధ్య పండుగ వాతావరణంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

ం పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు

ం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

కూకట్ పల్లి, నవంబర్ 08 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రజానాయకుడు ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆల్విన్ కాలనీ డివిజన్లోని ఎల్లమ్మబండ పరిధి పీజేఆర్ నగర్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పీజేఆర్ నగర్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమీపంలో జరిగిన ఈ వేడుకలకు స్థానిక ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి జన్మదిన సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్వారీ శశిధర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్థానిక ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పట్వారీ శశిధర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదే సందర్భంగా ప్రతి ఒక్కరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు అందజేశారు. ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ప్రజల మధ్య ఆనందోత్సాహాల నడుమ ఘనంగా ముగిశాయి.

చిన్నారుల చిరునవ్వుల్లోనే నిజమైన ఆనందం, వారి సేవలోనే జీవితానికి సార్థకత

కూకట్ పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్) : తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జన్మదినాన్నిపురస్కరించుకొని బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో కైతలపూర్ లోని చీర్స్ ఫౌండేషన్‌లోని చిన్నారుల మధ్య ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆనందోత్సాహాల మధ్య రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి అనంతరం చిన్నారులతో కలిసి టపాసులు కాల్చి దీపావళి వేడుకల్లో సందడి చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రజా పాలనకు ప్రతీకగా నిలుస్తున్నపేదల నాయకుడు రేవంత్ రెడ్డి అని అన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ని దేవుడు చల్లగా చూడాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ప్రజా సంక్షేమం, తెలంగాణ అభివృద్ధి లక్ష్యంగా వారి నాయకత్వంలో రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అన్నారు.





శేరిలింగంపల్లి జోన్‌లో ప్రజావాణి - 29 వినతులు స్వీకరణ...

తక్షణ పరిష్కారానికి ఆదేశాలు...

క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించి, వారి సమస్యలను అధికారులతో కలిసి తెలుసుకున్నారు. పురపాలక సేవలకు సంబంధించిన పలు అంశాలపై ప్రజల నుండి వినతులు అందాయి. అన్ని ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత అధికారులకు తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్వీకరించిన వినతులు: శేరిలింగంపల్లి సర్కిల్,8- మియాపూర్ సర్కిల్ - 5,అమీన్‌పూర్ సర్కిల్ - 3,నార్సింగి సర్కిల్ - 5, పటాన్‌చెరు సర్కిల్ 2, జోనల్ కార్యాలయం 6, మొత్తం - 29 ప్రజల సమస్యలను సమర్థవంతంగా, వేగంగా పరిష్కరించడం ద్వారా ప్రజాభిముఖ, పారదర్శక పాలన అందించడమే లక్ష్యమని జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ ఐఏఎస్ తెలిపారు.

పిజెఆర్ స్టేడియం యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కలిపించండి...

ఎమ్మెల్యే, జోనల్ కమిషనర్ లకు యోగాభ్యాసకుల వినతి...

క్రైమ్ మిర్రర్ : శేరిలింగంపల్లి పిజెఆర్ స్టేడియంలోని యోగా ప్రాంగణంలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి శాసనసభ్యులు ఆరెకపూడి గాంధీ, జోనల్ కమిషనర్ అమిత్ నారాయణ్ లకు యోగాభ్యాసకులు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. యోగ శిక్షకులు పుట్ట వినయ్ కుమార్ గౌడ్, జగన్నాథంలు అక్కడ ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే, జడ్సీ దృష్టికి తీసుకువచ్చారు. గత 12 సంవత్సరాలుగా పతాంజలి యోగ ప్రోటోకాల్ తో పిజెఆర్ స్టేడియంలో ప్రతిరోజు ఉచిత యోగా తరగతి కొనసాగుతుందని తెలిపారు. ప్రతి నెల జిహెచ్ఎంసి/సిఎంసీకి అభ్యాసకులందరూ విధిగా అద్దె చెల్లిస్తున్నామని అన్నారు. అయితే అందుకు తగిన సౌకర్యాలు లేవని ముఖ్యంగా వర్షాకాలం, చలికాలంలో తీవ్ర అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశాను. స్టేడియంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వెంటనే యోగా ప్రాంగణంలోనూ సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ 11వ తేదీన జోనల్ కమిషనర్ తో సహా సంబంధిత అధికారులతో కలిసి పీజేఆర్ స్టేడియం సందర్శిస్తానని, యోగ అభ్యాసకుల సమస్యలు పరిష్కారమయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా యోగాభ్యాసకులు వారిని సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. వినతి పత్రం సమర్పించిన వారిలో చందానగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు రెడ్డి రఘునాథ్ రెడ్డి, యోగాభ్యాసకులు అప్పలనాయుడు, శ్రీనివాసరావు, మహిపాల్ రెడ్డి, పద్మ, సింహాచలం, సురేష్, శంకర్ పటేల్, వెంకటేశ్వరరావు, జ్ఞానేశ్వర్, బాల నాగరాజు, వెంకట్, మంజుల, రేవతి, రమ్య, లీలావతి, చైత్ర తదితరులు పాల్గొన్నారు.



ఇసుక రవాణా ముసుగులో ప్రజల ప్రాణాలతో చెలగాటమా?

- ఇసుక లారీల వేగానికి అమాయకుల ప్రాణాలు బలి..!
- మృతుల కుటుంబాలకు రూ.30 లక్షల పరిహారం ఇవ్వాల్సిందే
- ఇసుక క్వారీల నిర్వహణపై ప్రజా సంఘాల సమరశంఖం



క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: ఇసుక రవాణా కొందరికి ఆదాయ వనరుగా మారుతుంటే.. అదే ఇసుక లారీల రాకపోకలు సామాన్య ప్రజలకు ప్రాణసంకటంగా మారుతున్నాయని వివిధ కుల, ప్రజా సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మహాదేవపూర్ మండలంలో ఇసుక క్వారీల నుంచి నిత్యం భారీ సంఖ్యలో లారీలు రాకపోకలు సాగిస్తుండటంతో రహదారులపై ప్రమాదాల ముప్పు పెరుగుతోందని, ప్రజల ఆరోగ్యం సైతం దెబ్బతింటోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేసిన సంఘాల ప్రతినిధులు.. ఇసుక లారీల ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ.30 లక్షల చొప్పున పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మండలంలోని ఇసుక క్వారీల నిర్వహణతో గ్రామీణ రహదారులపై లారీల రద్దీ విపరీతంగా పెరిగిందని, లారీల నుంచి వెలువడే దుమ్ము, ధూళి కారణంగా గ్రామాల ప్రజలు అనారోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వివరించారు. మరోవైపు లారీల అధిక వేగం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుని అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న వ్యక్తులను రోడ్డు ప్రమాదాల్లో కోల్పోయిన పేద కుటుంబాలు ఆర్థికంగా దిక్కుతోచని పరిస్థితుల్లో పడుతున్నాయని, బాధితులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నాయకులు పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు రూ.30 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు ఇసుక లారీల వేగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. రహదారి భద్రతా నిబంధనలు కఠినంగా అమలు చేయాలని, గ్రామాల మీదుగా వెళ్లే ఇసుక లారీల రాకపోకలపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యాన్ని పణంగా పెట్టి ఇసుక రవాణా సాగకుండా సంబంధిత శాఖలు బాధ్యతగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బెల్లంపల్లి సురేష్, ఆర్టీఐ సంఘం మండల ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల రామదాసు, నేతకాని సంఘం మండల అధ్యక్షుడు గోగుల నాగేందర్, ముస్లిం హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ అమీన్, మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షుడు చాగర్ల రాజు, దళిత సంఘ నాయకులు చింతకుంట్ల సతీష్, బీసీ నాయకులు అడపా లచ్చన్న, చింతకుంట్ల సాయి, కొలుగూరి సుమన్, లింగాల సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

పిర్యాదులపై విచారణ.. చర్యలపై మౌనం!




మర్రిగూడ (క్రైమ్ మిర్రర్): మర్రిగూడ మండలంలో పంచాయతీ పరిపాలన గాడి తప్పుతున్నా, జిల్లా ఉన్నతాధికారుల్లో చలనం కరువైందనే చెప్పుకోవాలి. విచారణలు.. నివేదికలు.. కార్యదర్శులపై ఫిర్యాదులు.. అయినా చర్యల జాడ కానేరాదు. నిబంధనలు పాటించాలని సూచించిన ఎంపీడీఓపై, కొంతమంది పంచాయతీ కార్యదర్శులు మూకుమ్మడిగా సెలవుల లేఖలు సమర్పించడం మరో వివాదానికి తెరలేపింది. గ్రామాల పరిపాలనను చక్కదిద్దాల్సిన ఉద్యోగులే, అధికారులపై ఒత్తిడి తెస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరోవైపు, ఏళ్ల తరబడి ఒకే మండలంలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శుల బదిలీలపై, జిల్లా యంత్రాంగం మీనమేషాలు లెక్కిస్తోంది. విచారణలు నిర్వహించి నివేదికలు సమర్పించినా వాటిపై చర్యలు తీసుకోకపోవడం.. రాజకీయ పలుకుబడి ముందు అధికార యంత్రాంగం, బలహీనపడుతోందనే అభిప్రాయాలకు బలం చేకూరుస్తోంది. ండలంలో పంచాయతీ కార్యదర్శుల విధి నిర్వహణపై, ఎంపీడీఓ నిబంధనలు గుర్తుచేయడం.. దానికి ప్రతిగా కొంతమంది కార్యదర్శులు మూకుమ్మడి సెలవుల లేఖలు సమర్పించడం, అధికారుల మధ్య నెలకొన్న విభేదాలను బహిర్గతం చేసింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పనిచేయాల్సిన ఉద్యోగులు.. వాటిని అమలు చేయాలని సూచించిన అధికారిపైనే, సమిష్టిగా నిరసనకు దిగడం చర్చనీయాంశంగా మారింది. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించుకునేందుకు అధికారిక మార్గాలు ఉన్నా.. మూకుమ్మడి సెలవుల వ్యవహారం ద్వారా పరిపాలనను ఒత్తిడికి గురిచేసే ప్రయత్నం జరుగుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎంపీడీఓపై కార్యదర్శుల అభ్యంతరాలు ఒకవైపు ఉంటే.. విధి నిర్వహణలో నిబంధనలు అమలు చేయాలనే అధికారిక బాధ్యత మరోవైపు ఉంది కదా.. ఈ వ్యవహారంపై జిల్లా స్థాయిలో స్పష్టమైన చర్యలు లేకపోవడంతో, మండలంలో పరిపాలనా అనిశ్చితి కొనసాగుతోంది. ఉద్యోగుల మధ్య విభేదాలను పరిష్కరించి పాలనను గాడిలో పెట్టాల్సిన ఉన్నతాధికారులు మౌనం వహించడం మరింత వివాదాస్పదమవుతోంది. మర్రిగూడ మండలంలో కొంతమంది పంచాయతీ కార్యదర్శులు, ఏళ్ల తరబడి ఒకే మండలంలో విధులు నిర్వహిస్తున్నారనే అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఏడేళ్లుగా ఒకే మండలంలో కొనసాగుతున్న ఉద్యోగుల పోస్టింగ్‌లపై, సమీక్ష జరగకపోవడం విమర్శలకు తావిస్తోంది. దీర్ఘకాలిక పోస్టింగ్‌లతో స్థానిక రాజకీయ సంబంధాలు బలపడుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. బదిలీ మార్గదర్శకాలు ఉన్నా వాటి అమలులో, జిల్లా యంత్రాంగం ఎందుకు వెనుకంజ వేస్తోందన్నది చర్చనీయాంశంగా మారింది. మండలంలో పరిపాలనా పారదర్శకతను పెంచేందుకు దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్యదర్శుల పోస్టింగ్‌లను సమీక్షించాల్సిన అవసరం ఉంది. బదిలీలు అవసరమైన చోట చర్యలు తీసుకోకుండా వ్యవహరించడం.. ఉద్యోగులపై పర్యవేక్షణ కొరవడిందనే విమర్శలకు దారితీస్తోంది. నిబంధనల అమలులో ఒకే విధానం లేకపోతే, పరిపాలనా వ్యవస్థపై ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది? ఖుదాబక్షుపల్లి, లెంకలపల్లి గ్రామపంచాయతీల్లో అవినీతి జరిగిందని, వచ్చిన పిర్యాదులు తెలిసినవే.. పిర్యాదులు పక్కనపెడితే పంచాయతీ కార్యదర్శుల పనితీరు, నిధుల వినియోగం, అధికారిక ధ్రువీకరణల జారీపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నా.. జిల్లా స్థాయిలో చర్యల పురోగతి మాత్రం స్పష్టంగా కనిపించడం లేదు. విచారణల పేరుతో అధికారులు గ్రామాలకు వెళ్లడం.. నివేదికలు సమర్పించడం.. ఆ తర్వాత ఫైళ్లు కార్యాలయాలకే పరిమితం కావడం, పరిపాలనా వ్యవస్థలో నెలకొన్న జాప్యాన్ని సూచిస్తోంది. తప్పులు నిర్ధారణ అయినా చర్యలు తీసుకోకపోవడం.. విచారణలు పూర్తికాకపోతే వాటిని పూర్తి చేయకపోవడం.. రెండూ అధికారుల బాధ్యతారాహిత్యమే. నివేదికలపై నిర్ణయాలు తీసుకోకుండా వ్యవహరించడం వల్ల, గ్రామపంచాయతీల్లో అవకతవకలకు అడ్డుకట్ట పడటం లేదని పలువురి వాదన.

గచ్చిబౌలిలో భారీ చోరీ కేసు ఛేదన

బెట్టింగ్ వ్యసనంతో 35 తులాల బంగారం..

2 కిలోల వెండి చోరీ.. నిందితుడి అరెస్ట్

క్రైమ్ మిర్రర్ గచ్చిబౌలి: ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటుపడి ఆర్థిక అవసరాల కోసం ఓ ఇంట్లో భారీ చోరీకి పాల్పడిన నిందితుడిని గచ్చిబౌలి పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి నుంచి సుమారు 35 తులాల బంగారు ఆభరణాలు, 2 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 2వ తేదీన రాత్రి 8 నుంచి 11.30 గంటల మధ్య కొండాపూర్‌లోని శిల్పా వ్యాలీ, సారా ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నంబర్ 502లో ఎవరూ లేని సమయంలో నిందితుడు చోరీకి పాల్పడ్డాడు. టెర్రస్ నుంచి తాడు సహాయంతో బాల్కనీలోకి ప్రవేశించి, స్లైడింగ్ డోర్, అల్మారాను ధ్వంసం చేసి 35 తులాల బంగారు ఆభరణాలు, 2 కిలోల వెండి వస్తువులను అపహరించాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన గచ్చిబౌలి క్రైమ్ టీమ్ దర్యాప్తు చేపట్టి, నవంబర్ 8న గచ్చిబౌలి ఎక్స్ రోడ్స్ వద్ద నిందితుడు లిమ్మక అనంత్ కుమార్ (28)ను అదుపులోకి తీసుకుంది. విచారణలో నేరాన్ని అంగీకరించడంతో అతని వద్ద నుంచి చోరీ సొత్తుతో పాటు హోండా



యాక్టివా స్కూటర్, మొబైల్ ఫోన్, రెండు సిమ్ కార్డులను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు దఫా బెట్ యాప్ ద్వారా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు పడి, ఆర్థిక అవసరాల నేపథ్యంలో ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.డీసీపీ సీహెచ్. శ్రీనివాస్, అదనపు డీసీపీ ఉడయ్ రెడ్డి, నార్సింగి ఏసీపీ, గచ్చిబౌలి ఎస్‌హెచ్ఓ సైదులు పర్యవేక్షణలో గచ్చిబౌలి డీఐ, క్రైమ్ టీమ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి నాలుగు రోజుల్లోనే కేసును ఛేదించారు. నిందితుడిని న్యాయపరమైన రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరిచారు.

పల్గుల-3 క్వారీలో అసలేం జరుగుతోంది?





పల్గుల-3 క్వారీ వద్ద ఇసుక లోడింగ్ కోసం ప్రభుత్వానికి చెల్లించాల్సిన అధికారిక మొత్తాలకు అదనంగా మరికొన్ని చార్జీలు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఒక్కో లారీపై అదనపు భారం పడుతోందని లారీ యజమానులు, డ్రైవర్లు చెబుతున్నట్లు సమాచారం. అసలు ఈ లోడింగ్ చార్జీలకు అధికారిక అనుమతులు ఉన్నాయా? వసూలు చేస్తున్న మొత్తాలకు రసీదులు ఇస్తున్నారా? అదనపు డబ్బులు ఎవరికి చేరుతున్నాయి? క్వారీ నిర్వహణలో ఉన్నవారి పాత్ర ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

ఓవర్‌లోడింగ్‌తో రహదారులపై మృత్యుశకటాలు

పల్గుల-3 క్వారీ నుంచి ఇసుక లోడుతో బయలుదేరుతున్న లారీల వేగం, బరువు నియంత్రణపై కూడా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొన్ని లారీలు నిబంధనలకు విరుద్ధంగా అదనపు ఇసుకతో ప్రయాణిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రామాల మీదుగా వెళ్లే భారీ వాహనాల వేగం స్థానిక ప్రజలను భయాందోళనకు గురిచేస్తోంది. ఇసుక లారీల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా రవాణా నియంత్రణపై తగిన చర్యలు కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. లారీల బరువును తనిఖీ చేస్తున్నారా? ఓవర్‌లోడింగ్‌ను అడ్డుకుంటున్నారా? వేగ నియంత్రణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? అన్నది అధికారులే స్పష్టం చేయాలి.

అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి?

క్వారీలో జరుగుతున్నట్లు వస్తున్న ఆరోపణలపై సంబంధిత శాఖలు స్పందించాల్సిన అవసరం ఉంది. గనులు, భూగర్భ శాఖ, రవాణా శాఖ, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. క్వారీలో సీసీ కెమెరాల పర్యవేక్షణ, లోడింగ్ రికార్డులు, లారీల బరువు వివరాలు, రవాణా అనుమతులను పరిశీలించాలి. అదనపు వసూళ్ల ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులు ఎవరైనా చర్యలు తీసుకోవాలి.

ఉన్నతాధికారులు దృష్టి సారించాలి

పల్గుల-3 క్వారీ వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడటంతో పాటు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతున్న ఇసుక లారీల రవాణాపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలి. క్వారీ ఎవరిది? నిర్వహణ బాధ్యతలు ఎవరివి? అదనపు వసూళ్ల వెనుక ఎవరున్నారు? నిబంధనలకు విరుద్ధంగా రవాణా జరుగుతోందా?

ఈ ప్రశ్నలకు సమాధానాలు దొరికే వరకు పల్గుల-3 క్వారీ వ్యవహారంపై క్రైమ్ మిర్రర్ పరిశీలన కొనసాగుతుంది.

నిఘా నిద్రిస్తే.. క్రైమ్ మిర్రర్ కాపు కాస్తుంది



మెగా రైతు మేళాకు శంకర్‌పల్లి మండలం నుంచి మహిళా రైతుల భారీ తరలింపు

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, సహకార శాఖ ఆధ్వర్యంలో కొడంగల్‌లో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా అగ్రో ఇండస్ట్రియల్ ఎక్స్‌పో 2026 కార్యక్రమంలో పాల్గొనేందుకు శంకర్‌పల్లి మండలం నుంచి పెద్ద ఎత్తున రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా రైతులు ప్రయాణిస్తున్న బస్సులకు డీసీసీ ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ బొల్లారం వెంకటరెడ్డి శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మొకిల పి ఏ సి ఎస్ చైర్మన్ గౌండ్ర సత్యం జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం నాయకులు రైతులతో కలిసి కొడంగల్‌కు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళా రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతప్ప గూడ సర్పంచ్ బీరయ్య, టంగుటూరు సర్పంచ్ కృష్ణ రెడ్డి , మోకిలా సర్పంచ్ శేఖర్, పొద్దుటూరు సర్పంచ్ లక్ష్మీనరసింహ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఏఈఓ చైతన్య, ఏ పి ఎమ్ రవీందర్,సి.సి. చంద్రయ్య, పర్వేద సెక్రెటరీ వసంత రైతులు తదితరులు పాల్గొన్నారు

మహేశ్వరం లింగయ్య కు ఘన నివాళులు

10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత

మునుగోడు క్రైమ్ మిర్రర్ (అక్టోబర్ 09) : మునుగోడు మండల పరిధిలోని ఇప్పర్తి గ్రామానికి చెందిన మహేశ్వరం లింగయ్య ఆదివారం ఉదయం మృతి చెందారు..విషయం తెలుసుకున్న జాతీయ మాలమహానాడు మునుగోడు మండల కమిటీ , లింగయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. కుటుంబసభ్యులను పరమార్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.జాతీయ మాలమహానాడు మండల అధ్యక్షుడు బొల్లు సైదులు,ఉపాధ్యక్షుడు అన్నిమల్ల నాగరాజు, సంకు శ్రీను,అద్దంకి వెంకన్న, బొల్లు రామలింగయ్య, ఈద పవన్,బొల్లు శ్రీశైలం,అద్దంకి సుమన్,శిర్గమల్ల రమేష్,గాలి జీవన్,దాసరి కిట్టు,శివశంకర్,శ్రీను, గ్రామస్తులు పాల్గొన్నారు.

10 వేల ఆర్థిక సాయం అందజేత

ఇప్పర్తి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు గోలి లింగస్వామి మహేశ్వరం లింగయ్య పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి,10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు..






మాజీ కార్పొరేటర్ శ్రీకాంత్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కాలనీవాసులు....

క్రైమ్ మిర్రర్ మియాపూర్: దీపావళి సందర్భంగా మియాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్‌ను కేకే ఎన్‌క్లేవ్, నైలా అపార్ట్‌మెంట్స్ అసోసియేషన్ సభ్యులు, మయూరి నగర్ కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని, పీ ఏ సీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ సహకారంతో ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామరాజు, కిషోర్, నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, హరికృష్ణ, కే ఎల్ ఎన్ స్వామి, శ్రీనివాస్, మురళి, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆర్థిక భద్రతే లక్ష్యం..

తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌లో అద్భుతమైన పొదుపు, బీమా పథకాలు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (కడ్తాల్) : సామాన్య, మధ్యతరగతి ప్రజల ఆర్థిక భద్రతే లక్ష్యంగా తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వివిధ పొదుపు, జీవిత బీమా పథకాలను అందుబాటులోకి తెచ్చిందని కడ్తాల్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. సువర్చల తెలిపారు. పిల్లల ఉన్నత చదువులు, వివాహాలు, కుటుంబ భవిష్యత్తు అవసరాల కోసం ప్రతి ఒక్కరూ ఇప్పటి నుంచే పొదుపు అలవాటు చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పిల్లల భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించేలా రూపొందించిన 'స్మార్ట్ స్కాలర్ చైల్డ్ ప్లాన్', 'స్మార్ట్ ప్లాటినా యంగ్ అచీవర్' పథకాలకు ఖాతాదారుల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఖాతాదారుల ఆర్థిక స్థోమతను బట్టి కనీసం రూ.50 వేల నుంచి తమకు అనుకూలమైన మొత్తాన్ని పొదుపు చేసుకునే అవకాశం ఉందని, 7 లేదా 10 సంవత్సరాల కాలపరిమితితో ప్రీమియం చెల్లించే వెసులుబాటు కూడా ఉందని వివరించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా బీమా పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద సంవత్సరానికి కేవలం రూ.20 ప్రీమియంతో రూ.2 లక్షల ప్రమాద బీమా, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ద్వారా రూ.2 లక్షల జీవిత బీమా పొందే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో పాటు వివిధ ఆర్థిక సేవలను అందిస్తోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలు, ఖాతాదారులు బ్యాంకు అందిస్తున్న పొదుపు, బీమా పథకాలపై అవగాహన పెంచుకొని తమ కుటుంబాల ఆర్థిక భద్రత కోసం వాటిని సద్వినియోగం చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ సువర్చల పిలుపునిచ్చారు.



ప్రజావాణి కి 26 ఫిర్యాదులు..

అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 18 ఫిర్యాదులు... సమస్యలను సత్వరమే పరిష్కరించాలి: సిఎంసీ కమిషనర్...

క్రైమ్ మిర్రర్ సైబరాబాద్ : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసీ) ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమిషనర్ ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ శాఖల అధిపతులు (ఎచ్ ఓ డీ లు) ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 26 ఫిర్యాదులు అందగా, అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 18 ఫిర్యాదులు వచ్చాయి. ఇంజినీరింగ్ శాఖకు 4, రెవెన్యూ శాఖకు 2, చెరువుల విభాగానికి 1, ట్రేడ్ లైసెన్స్ విభాగానికి 1 ఫిర్యాదు అందాయి. ప్రతి ఫిర్యాదును ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ, ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేసి, ఫిర్యాదుల పరిష్కార స్థితిని ప్రజలు స్వయంగా తెలుసుకునేలా చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మొత్తం 26 ఫిర్యాదులు అందగా, అత్యధికంగా టౌన్ ప్లానింగ్ విభాగానికి 18 ఫిర్యాదులు వచ్చాయి. ఇంజినీరింగ్ శాఖకు 4, రెవెన్యూ శాఖకు 2, చెరువుల విభాగానికి 1, ట్రేడ్ లైసెన్స్ విభాగానికి 1 ఫిర్యాదు అందాయి. ప్రతి ఫిర్యాదును ప్రత్యేక గ్రీవెన్స్ ఐడీ, ట్రాకింగ్ లింక్‌తో నమోదు చేసి, ఫిర్యాదుల పరిష్కార స్థితిని ప్రజలు స్వయంగా తెలుసుకునేలా చర్యలు తీసుకున్నారు. ఈ



సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సంబంధిత శాఖల అధికారులు ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా సత్వర పరిష్కారం అందించాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

రాంపూర్‌లో ఘనంగా 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమం

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంతో పాటు గ్రామపంచాయతీ పరిధిలోని సంగాయపల్లి గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, గ్రామ కార్యదర్శి, జీపీ సిబ్బంది, వార్డు సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇళ్లను సందర్శించారు. లబ్ధిదారుల కుటుంబాలతో కలిసి దీపాలు వెలిగించి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడంతో పాటు, వారి జీవితాల్లో సంతోషం, భద్రత, వెలుగులు నింపడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సొంతింటిలో పండుగ జరుపుకోవడం ప్రతి కుటుంబానికి ఎంతో ప్రత్యేకమని, లబ్ధిదారులతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, గ్రామ కార్యదర్శి రవీందర్, జీపీ అధికారి శ్రీశైలం, వార్డు సభ్యులు దొరుబాయి లాలమ్మ-జంగయ్య, కటికల మధు యాదవ్, కాకి



రాము, పెరుమళ్ళ నరేష్, పబ్బ రమేష్, మాజీ ఎంపీటీసీ కటికల భీమమ్మ యాదయ్య, మాజీ సర్పంచ్ మణెమ్మ-యాదయ్య, మాజీ వార్డు సభ్యులు వేదం ఉదయ శంకర్, అనురాధ-తిరుపతయ్య, రెడ్డి సంఘం అధ్యక్షుడు చిన్న హరిమోహన్ రెడ్డి, బీఆర్ఎస్ యువజన అధ్యక్షుడు బోదాస్ నరసింహ, నాయకులు పబ్బా సంపత్ కుమార్, తిక్కల శంకరయ్య, మద్ది కృష్ణారెడ్డి, శేఖర్, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక వ్యవసాయంపై అవగాహనకు రైతుల ఆసక్తి..

మెగా రైతు మేళాకు కేంద్ర తరలినతలకొండపల్లి రైతులు

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (తలకొండపల్లి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ, సహకార శాఖ ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట గ్రామంలో నిర్వహిస్తున్న మెగా రైతు మేళా ఆగ్రో ఇండస్ట్రియల్ ఎక్స్‌పో--2026కు తలకొండపల్లి మండలం నుంచి పెద్ద సంఖ్యలో రైతులు తరలివెళ్లారు. నవంబర్ 7 నుంచి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఈ మేళాను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులను మేళాకు తీసుకెళ్లేందుకు వ్యవసాయ శాఖ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వ్యవసాయ రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆవిష్కరణలు, యాంత్రీకరణ, వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు మేళాలో ప్రత్యేక ప్రదర్శనలు, సాంకేతిక సదస్సులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ.. ఆధునిక సాగు పద్ధతులను తెలుసుకోవడంతో పాటు నూతన వ్యవసాయ యంత్రాలు, నాణ్యమైన విత్తనాలు, ఎరువుల వినియోగంపై రైతులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వ్యవసాయంలో అందిపుచ్చుకున్నప్పుడే పెట్టుబడి ఖర్చులు తగ్గి, దిగుబడులు పెరిగి రైతులకు మెరుగైన లాభాలు అందుతాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు.



నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు సంఘం జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 15న నిర్వహిస్తున్న బహిరంగ సభను జయప్రదం చేయండి

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు

క్రైమ్ మిర్రర్,యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో : ఈనెల 15 నుండి 18 వరకు విప్లవాల పురిటిగడ్డ నల్లగొండ జిల్లా కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న అఖిల భారత రైతు సంఘం 36వ జాతీయ మహాసభల సందర్భంగా 15వ తేదీన నిర్వహిస్తున్న బహిరంగ సభలో రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కూలీలు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. సోమవారం పోచంపల్లి సీపీఎం కార్యాలయంలో పట్టణ కమిటీ సభ్యులు వడ్డేపల్లి యాదగిరి అధ్యక్షతన జరిగిన సీపీఎం పోచంపల్లి పట్టణ కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల కార్పొరేట్ అనుకూల విధానాల వల్ల దేశంలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకులకులు కార్పొరేటు శక్తుల లాభాల గురించి ఆలోచిస్తున్నారు తప్ప రైతుల బాధలు మాత్రం పట్టించుకోవడం లేదు అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పెట్టుబడికి అదనంగా 50 శాతం కలిపి అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించేలా చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులు, కౌలు రైతులందరికీ ఏకకాలంలో రుణమాఫీ వర్తింపజేయాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేసే విధానాలను నిలిపివేయాలి, బలవంతపు భూసేకరణను అరికట్టాలని అన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందిస్తూ, ప్రభుత్వ సాయం, సబ్సిడీలు నేరుగా వారికే



అందేలా చట్టభద్రత కల్పించాలని కోరారు. వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు వి బి జి రాంజీ చట్టాన్ని బలోపేతం చేసి బడ్జెట్ కేటాయింపులను పెంచాలి, వ్యవసాయ రంగాన్ని ప్రైవేటీకరించే విద్యుత్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకుని, రైతులకు ఉచిత విద్యుత్ సరఫరాను కొనసాగించాలి డిమాండ్ చేసినారు. రైతాంగ ఉద్యమాలకు పురిటిగడ్డ అయిన నల్లగొండ జిల్లాలో 90 ఏళ్ళ రైతు సంఘం ప్రస్థానంలో, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 80వ వార్షికోత్సవాల నేపథ్యంలో ఈ మహాసభలు జరగడం చారిత్రాత్మకమని కొండమడుగు నర్సింహ్మా కొనియాడారు. ఇలాంటి నేపథ్యంలో మహాసభలను, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య, పొన్నమోని కృష్ణ, బేతి కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రావులపల్లిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో దీపావళి సంబరాలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు.. శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి మండలం రావులపల్లి గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి శంకర్‌పల్లి కాంగ్రెస్ నాయకులు దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, రాష్ట్ర ప్రజలందరికీ ఆనందం, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు గోపాల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగ రెడ్డి, బొల్లారం వెంకట్ రెడ్డి శంకర్‌పల్లి పీ ఏ సీ ఎస్ చైర్మన్, శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ పార్సి బాలకృష్ణ, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రమౌళి, మోకిలా పీఏసీఎస్ చైర్మన్ గౌండ్ర సత్యం, మోకిలా సర్పంచ్ శేఖర్, పిల్లిగుండ్ల సర్పంచ్ స్వాతి కాంత్ రెడ్డి, శంకర్‌పల్లి



మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లారం ప్రశాంత్ రెడ్డి, రఘునందన్ రెడ్డి, ఆలం ఖాన్, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ఆనంద్, గణేష్, సమియుద్దిన్, కో ఆప్షన్ సభ్యులు మోయిన్, మహమూద్, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ ముదిరాజ్, రాజేశ్వర్గౌడ్ శంకర్‌పల్లి మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్వేదలో ఇందిరమ్మ ఇళ్లే లబ్ధిదారులతో దీపావళి సంబరాలు

లబ్ధిదారులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొన్న పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సునీత వెంకట్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి : శంకర్‌పల్లి మండలం పర్వేద గ్రామంలో ఆదివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కలిసి దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. శంకర్‌పల్లి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు, పర్వేద సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామ వార్డు సభ్యులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.



రైతుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

నూతన పీఏసీఎస్ చైర్మన్‌కు మిర్యాల శ్రీనివాస్ రెడ్డి సూచన



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలు కల్వకుర్తి ప్రాంత రైతులకు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి మిర్యాల శ్రీనివాస్ రెడ్డి కోరారు. సోమవారం కల్వకుర్తి నూతన పీఏసీఎస్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీపురం హరిశ్వర్ రెడ్డిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని, వారికి అండగా నిలిచి సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, రుణ సదుపాయాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతుల అవసరాలకు ప్రాధాన్యతనిస్తూ సహకార సంఘం ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.

పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ కొండంత అండ

రూ.20 వేల ఆర్థిక సాయం చెక్కు అందజేసిన ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో భరోసానిస్తోందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందిన పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. ఆమనగల్ మండలం పోలేపల్లి గ్రామ పరిధిలోని మంగల్‌కుంట తండాకు చెందిన కేతావత్ లక్ష్య నాయక్ కుమారుడు అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స పొందారు. ఈ నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ.20 వేల ఆర్థిక సాయం మంజూరైంది. గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో మంజూరైన చెక్కును సోమవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో బాలుడి తండ్రి లక్ష్య నాయక్‌కు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేద కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకుండా ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక చేయూత అందిస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగం విజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్, నల్లచెరువు మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






పీ ఏ సీ చైర్మన్,ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని కలిసిన బలరామ్ యాదవ్.

క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి: దీపావళి సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బలరామ్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజమోహన్ రావు, సన్నీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి 23 దరఖాస్తులు

ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించి బాధితులకు సమాచారం అందించాలి: కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్



క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్): ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు సత్వరమే పరిష్కరించి, పరిష్కార వివరాలను ఫిర్యాదుదారులకు తప్పనిసరిగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, బి. దేవసహాయం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. తమ శాఖ పరిధిలో లేని ఫిర్యాదులను సంబంధిత శాఖలకు బదిలీ చేయాలని, పరిష్కారం సాధ్యం కాని సమస్యలకు కారణాలను ఫిర్యాదుదారులకు స్పష్టంగా వివరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి కార్యాలయం, జిల్లా మంత్రి కార్యాలయం నుంచి వచ్చిన అర్జీలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 23 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో డీఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

దీపావళి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు ఁ

శుభాకాంక్షలు తెలిపిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

కూకట్‌పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్) : కూకట్ పల్లి నియోజకవర్గ మూసా పేట సర్కిల్ పరిధిలోని దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని కూకట్‌పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావును మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పండుగ సంతోషాలు ప్రతి ఇంటా వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతో షాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కర్మ రవీందర్, హరినాథ్, తుకారాం, కృష్ణ, జైరాజ్, నరేష్, అర్జున్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

సంస్థాన్ లో పురాతన కట్టడాలను మరమ్మతు చేయుటకు అనుమతిస్తూ నిధులు కేటాయించాలని

కలెక్టర్ అనురాగ్ జయంతి కి వినతిపత్రం అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



క్రైమ్ మిర్రర్ ,సంస్థాన్ నారాయణపురం: యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పురాతన కట్టడాలను మరమత్తు చేయుటకు అనుమతిస్తూ నిధులను కేటాయించాలని హైదరాబాద్ నిజాం ప్రభుత్వ ఆధీనములోని జాగిర్ వ్యవస్థలో భాగంగా ఉండేది అట్టి కాలములో భారీ రాతి ప్రహరీ గోడలు, బురుజులు రాజభవనాలు మరియు రక్షణ ద్వారాలు నిర్మించినారు తదుపరి 1948లో హైదరాబాద్ సంస్థాన్ భారత యూనియన్ లో విలీనమైనది. ప్రస్తుతం అట్టి పురాతన కట్టడాలు అయిన ప్రధాన ద్వారాలు, ఫలకునామ భవనము ప్రస్తుతము నిర్వహణ లోపముతో పూర్తిగా శిధిలామయ్యే అవకాశము ఉన్నందున చరిత్ర సాక్షాలుగా ఉన్న పురాతన కట్టడాలను కాపాడుకోవలసిన అవసరము ఉన్నందున వాటిని మరమత్తు చేయుటకు అనుమతిస్తూ అందుకు సంబందించిన నిధులు సంబంధిత శాఖ ద్వారా మంజూరు చేయించగలరని మా పాలకవర్గం తరుపున మరియు సంస్థాన్ నారాయణపురం గ్రామ ప్రజల తరుపున కలెక్టర్ అనురాగ్ జయంతిని సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి కోరారు.

విదేశాల నుంచి వచ్చిన కుమార్తెతో దీపావళి వేడుకలు.. రావెళ్ల కుటుంబంలో రెట్టింపైన పండుగ ఆనందం!



కోదాడ, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్): కుటుంబ బంధాలు, ఆప్యాయతలు, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే దీపావళి పండుగను విదేశాల నుంచి స్వదేశానికి వచ్చిన కుమార్తెతో కలిసి జరుపుకోవడంతో ఆ కుటుంబంలో ఆనందం రెట్టింపైంది. కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ల కృష్ణారావు నివాసంలో ఆదివారం దీపావళి పండుగ వేడుకలు అత్యంత ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది దీపావళి వేడుకలు రావెళ్ల కుటుంబానికి మరింత ప్రత్యేకంగా నిలిచాయి. ఆయన కుమార్తె లండన్ నుంచి స్వదేశానికి రావడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. చాలాకాలం తర్వాత కుమార్తెతో కలిసి పండుగను జరుపుకునే అవకాశం రావడంతో రావెళ్ల కృష్ణారావు కుటుంబ సభ్యులతో కలిసి ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులందరూ ఒకచోట చేరి సంప్రదాయబద్ధంగా దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి దీపావళి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఇల్లు మొత్తం దీపాల వెలుగులతో, కుటుంబ సభ్యుల సందడితో పండుగ శోభను సంతరించుకుంది. విదేశాల్లో ఉంటున్న కుమార్తె స్వదేశానికి వచ్చి కుటుంబ సభ్యులందరితో కలిసి పండుగ జరుపుకోవడం ఈ ఏడాది తమ కుటుంబానికి మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోయిందని వారి ఆనందం వెల్లివిరిసింది. నిత్యం రాజకీయ, సామాజిక కార్యక్రమాలతో బిజీగా ఉండే రావెళ్ల కృష్ణారావు పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులతో విలువైన సమయాన్ని గడపడం విశేషంగా నిలిచింది.

బాలాజీనగర్‌లో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

కూకట్‌పల్లి, నవంబర్ 09 (క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యాచరణ కమిటీ పర్యవేక్షణలో బాలాజీనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధు ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేసి కేక్ కటింగ్‌తో పాటు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి, తెలంగాణ ప్రభుత్వ ముఖ్య విప్ పట్నం మహేందర్ రెడ్డి కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు షేరి సతీష్ రెడ్డి, కూకట్‌పల్లి నియోజకవర్గం నుంచి పోటీ చేసిన శాసనసభ అభ్యర్థి బి. సంజీవరావు, కార్పొరేటర్ అభ్యర్థి విట్టల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, కోటి రెడ్డి, తూము వినయ్, మనోజ్ కుమార్, చును పాషా, గంధం రాజు, ధర్మారావు, అబ్దుల్ బాకీ, ప్రవీణ్, సుంకన్న, అశోక్ ముదిరాజ్, గోవింద్ గౌడ్, కృష్ణా రాజ్‌పుత్, జహంగీర్, అక్బర్, జుబేర్, తబ్రేజ్, కళ్యాణ్, స్వరూప గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని ముఖ్య మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నిర్వహించిన అన్నసమారాధనలో పాల్గొని వేడుకలను సందడిగా జరుపుకున్నారు. నాయకులు, కార్యకర్తల సమిష్టి భాగస్వామ్యంతో బాలాజీనగర్‌లో ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా ముగిశాయి.

పండుగ వేళ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ మహేష్ కానుకలు!

దీపావళి సందర్భంగా నూతన వస్త్రాల పంపిణీ.. సిబ్బంది సేవలకు గుర్తింపుగా సర్పంచ్ ప్రత్యేక అభినందన



క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: లదీపావళి పండుగను పురస్కరించుకొని పాచిల్లా గ్రామ పంచాయతీ సిబ్బందికి సర్పంచ్ అలంశెట్టి మహేష్ నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సిబ్బందికి వస్త్రాలు అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు నిరంతరం సేవలందిస్తూ గ్రామ ప్రగతికి తమ వంతు కృషి చేస్తున్న సిబ్బందిని పండుగ సందర్భంగా గౌరవించడం సంతోషంగా ఉందని సర్పంచ్ మహేష్ పేర్కొన్నారు. కేవలం విధులకే పరిమితం కాకుండా గ్రామాభివృద్ధిలో భాగస్వాములవుతున్న సిబ్బంది సేవలను గుర్తించి, వారి ఆనందంలో పాలుపంచుకోవాలనే ఉద్దేశంతో నూతన వస్త్రాలను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందిని గౌరవిస్తూ పండుగ వేళ సంతోషాన్ని పంచుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

పల్లె నుంచి ఢిల్లీ దాకా.. సేవకు జాతీయ సత్కారం

- నిరుపేద విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు, దబ్బెట మహేష్‌కు సేవా రత్న అవార్డు
- విద్యా, సామాజిక సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు
- నవంబర్ 15న న్యూఢిల్లీలో పురస్కార ప్రదానం

క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి: పల్లె గడ్డపై పుట్టిన సేవా సంకల్పం.. వందలాది పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న తపన.. ఆర్థిక ఇబ్బందులు చదువుకు అడ్డంకి కాకూడదన్న ఆశయం.. ఇవే లక్ష్యాలుగా ముందుకు సాగుతున్న విద్యావేత్త దబ్బెట మహేష్‌కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, సామాజిక సేవా రంగంలో అందిస్తున్న విశేష సేవలను గుర్తించిన బహుజన సాహిత్య అకాడమీ ఆయనను 2026 సంవత్సరానికి సంబంధించిన ప్రతిష్టాత్మక సేవా రత్న జాతీయ అవార్డుకు ఎంపిక చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన దబ్బెట మహేష్.. గ్రావిటీ విద్యాసంస్థల అధినేతగా విద్యారంగంలో తనదైన గుర్తింపు పొందారు. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లోని పేద, నిరుపేద కుటుంబాల విద్యార్థులకు విద్యాపరంగా అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు.

పేదరికం చదువుకు అడ్డుకాకూడదనే లక్ష్యం

గ్రామీణ ప్రాంతాల్లో ఎంతోమంది విద్యార్థుల్లో ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఉన్నత చదువులకు దూరమవుతున్న పరిస్థితులను గుర్తించిన మహేష్.. అలాంటి విద్యార్థులను ప్రోత్సహించేందుకు తనవంతు కృషి చేస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులతో విద్యను మధ్యలోనే ఆపేయాల్సిన పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో విద్యార్థులకు సహకారం, ప్రోత్సాహం అందిస్తున్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకునేలా ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యావకాశాలను విస్తరించాలనే సంకల్పంతో ఆయన చేస్తున్న కృషి ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చింది. విద్య అనేది ప్రతి ఒక్కరికీ అందాల్సిన హక్కు అనే భావనతో వృత్తిపరమైన బాధ్యతలతో పాటు సామాజిక బాధ్యతను కూడా సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

28 రాష్ట్రాల నుంచి దరఖాస్తులు.. జాతీయ స్థాయిలో ఎంపిక

దబ్బెట మహేష్ విద్యా, సామాజిక రంగాల్లో అందిస్తున్న సేవలను పరిగణనలోకి తీసుకున్న బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అవార్డుల ఎంపిక కమిటీ ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి వచ్చిన వందలాది దరఖాస్తులను పరిశీలించిన జాతీయ స్థాయి కమిటీ.. వివిధ రంగాల్లో చేసిన విశేష సేవలను ప్రామాణికంగా తీసుకుని అవార్డు గ్రహీతలను ఎంపిక చేసింది. ఈ క్రమంలో మహేష్‌కు సేవా రత్న జాతీయ అవార్డు దక్కడం భూపాలపల్లి జిల్లాతో పాటు ఉమ్మడి వరంగల్ ప్రాంతానికి గర్వకారణంగా నిలిచింది.

అవార్డు ఆహ్వాన పత్రాలు అందజేత




హైదరాబాద్‌లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు, అవార్డు ఎంపిక కమిటీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా దబ్బెట మహేష్‌కు అవార్డు ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ తెలంగాణ రాష్ట్ర అవార్డు ఎంపిక కమిటీ సభ్యుడు బొమ్మకంటి రాజేందర్‌తో పాటు పలువురు అకాడమీ ప్రతినిధులు, ప్రముఖులు పాల్గొన్నారు.

నవంబర్ 15న ఢిల్లీలో జాతీయ సత్కారం

న్యూఢిల్లీలో నవంబర్ 15న నిర్వహించనున్న బహుజన సాహిత్య అకాడమీ 20వ జాతీయ మహాసభలో దబ్బెట మహేష్‌కు సేవా రత్న జాతీయ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ కార్యక్రమానికి దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాల నుంచి సుమారు వెయ్యి మంది ప్రతినిధులు హాజరుకానున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంతానికి జాతీయ గుర్తింపు

ఒక మారుమూల గ్రామం నుంచి ఎదిగి, గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ జాతీయ స్థాయి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల ఇబ్రహీంపల్లి గ్రామస్తులు, విద్యావేత్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు, భూపాలపల్లి జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మహేష్ సాధించిన ఈ గుర్తింపు మరింతమంది సేవా దృక్పథంతో విద్యారంగంలో ముందుకు రావడానికి స్ఫూర్తినిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పేద విద్యార్థుల ఆశయాలకు అండగా



గుండాల రామలింగేశ్వర స్వామి ఆలయానికి బండోని పల్లి సర్పంచ్ ఐమాక్స్ లైట్ల వితరణ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (వెల్దండ): వెల్దండ మండల పరిధిలోని గుండాల గ్రామంలో దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన అంబా రామలింగేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక సోమవారం సందర్భంగా బండోనిపల్లి గ్రామ సర్పంచ్ సంగీత శేఖర్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి రూ.30 వేల విలువైన మూడు ఐమాక్స్ లైట్లను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ సంగీత శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. కార్తీక మాసం శివారాధనకు అత్యంత పవిత్రమైన మాసమని, ఈ మాసంలో శివుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం వల్ల ఆధ్యాత్మిక ప్రశాంతత, మనోధైర్యం లభిస్తాయని అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయానికి తమ వంతుగా చిన్న సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. భగవంతుడి సేవలో భాగస్వాములు కావడం అదృష్టంగా భావిస్తున్నామని, ఆ పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. భక్తి, సేవ, దైవచింతనతో సమాజంలో సుఖశాంతులు వెల్లివిరియాలని అన్నారు.

కల్వకుర్తి అభివృద్ధికి సాగునీటి సమస్యే ప్రధాన అడ్డంకి!



క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి: కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి సాగునీటి సమస్య ప్రధాన అడ్డంకిగా మారిందని చీమర్ల అర్జున్ రెడ్డి అన్నారు. దీపావళి పండుగ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రాంత భవిష్యత్తు కోసం సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని ఆయన కోరారు. కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రారంభమై 21 సంవత్సరాలు గడిచినా ఆశించిన స్థాయిలో సాగునీరు అందకపోవడం బాధాకరమన్నారు. మన ప్రాంతంలో సమృద్ధిగా నీరు అందుబాటులో ఉంటే బీడు భూములు పచ్చని పంట పొలాలుగా మారడంతో పాటు రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడేదన్నారు. వ్యవసాయ కూలీలకు ఉపాధి, పాడి పరిశ్రమకు ప్రోత్సాహం, గ్రామీణ ప్రాంతాల్లో వ్యాపారాల అభివృద్ధి, యువతకు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేవని పేర్కొన్నారు. పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రిగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లోనైనా కల్వకుర్తి ప్రాంతానికి సాగునీటి విషయంలో న్యాయం జరగాలని కోరారు. ఎన్నికల సమయంలోనే నీటి సమస్యను ప్రస్తావించకుండా, ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజాప్రతినిధులు నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పెండింగ్ పనులపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించి, పనులు పూర్తి చేయడంతో పాటు నీటి కేటాయింపులు, సరఫరాపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీళ్ల కోసం ఎదురుచూసే కల్వకుర్తి కాకుండా నీటితో కళకళలాడే కల్వకుర్తిని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కల్వకుర్తి పచ్చబడాలి, రైతుల బతుకులు మారాలి, ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలన్నదే తన ఆకాంక్ష అని చీమర్ల అర్జున్ రెడ్డి పేర్కొన్నారు.